కథ

# మమతల హారం

సుమ ధోరణి అ ోక్‌కి ఆశ్చర్యంగా అనిపించింది. సినిమ ప్రోగ్రాం చెప్పగానే హుషారుగా రెడీ అయ్యే సుమ, ఆరోజు చా నిర్లిప్తంగా ''నాక రావాలని లేదు'' అని చెప్పటం అతనికి విడ్డూరం ానే ఉంది! అంతకు ముందు శనివారం వెళ్దామని అన్నప్పుడు తలనొప్పిగా ఉ ందని చెప్పింది.

ఎంతో ఇష్టంగా స్కూట ి కొనుక్కున్నాక తనతో ఎక్కడికీ రానేలేదు. క ణం అడిగితే ఏమీ లేదని చెబుతోందికానీ ఏదో ుందని తనకు అర్థమౌతోంది. కానీ అదేమిటన్నద తెలియటం లేదు.

సరిగ్గా రెండు నెలల క్రితం

ఒకరోజు... తన ఫ్రెండ ఊరికి వెళ్తోంటే, అతని స్కూటర్ అడిగి తీసుకు ఇంటికి వచ్చాడు. సినిమాకి వెళ్దామని చెప్పగానే సుమ హుషారుగా రెడీ అయింది. బయటకు వచ ్క తను స్కూటర్ తీస్తోంటే, ''హా..య్! ఎ ం ఇప్పుడు దీనిమీద వెళ్తున్నా ా? ఎక్కడిదీ?'' ఆనందంగా డిగింది. ఫ్రెండుదని చెప్పాడు. మ చిన్నచిన్న విషయాలకి కు డా ఎక్కువగా ఆనందించేస్తుంటు ది. మనసులోని ఆనందం ఆ పెద్ద ద్ద కళ్ళల్లో పొర్లిపోతున్నట్లుగా క ిపిస్తుంది. సుమని అలా చూడటం తనకీ ముచ్చ గా ఉంటుంది.

సుమ మొహం చూశాక వెంటనే స్కూటర్ కొనెయ్యగలిగితే ఎంత బావు ను! అని తనకీ అనిపించింది. కానీ అన్నిం కి తొందరపడితే అప్పులు పెరిగి చికాకుల పెరుగుతాయని వూరుకున్నాను.

ఆ తర్వాత ఒకరోజు బస్ ప్‌లో నిలబడివున్నప్పుడు సుమ వాళ్ళ బంధువు లమయ్యగారు కనిపించారు. తమ పెళ్ళికి ఆయన పెద్దగా వ్యవహరించారు. పలకరింపులయ్యాక మాటల మధ్య ''బండి తీసుకోకపోయావా, స్ కోసం ఎదురు చూపులు తగ్గేవిగా!'' అన్నార ున.

''ఇంకో సంవత్సరం వర ా కుదిరేట్లు లేదు లెండి. వచ్చే సంవత్సరం తీస కుంటా'' బదులు చెప్పాడు. దానికాయన ''పె కి మీరేమీ కట్నం అడగలేదు. కానుకలూ కోర దు. అందుకని మీ మామగారు వీలుచూసుకుని ఏదైనా ఇవ్వాలని అనుకున్నారుగా, స్కూటరు అడగకపోయావా పోనీ నేనే మీ మామగార ో అంటానులే'' అన్నారు.

''అబ్బే..అలా ఎందుకు ండి. నేనే కొనుక్కుంటా. అంత తొందరేం లే ్లెండి'' అన్నాడు మొహమాటంగా.

ఆ తర్వాత పదిహేను ర ోజులకు మామయ్యగారి దగ్గర్నుండి ఆఫీసు డ్రసుకు కవరు వచ్చి ంది. డ్రాఫ్టు పంపుతూ స్కూటరు కొనుక్కో ఉత్తరం రాశారు. చలమయ్యగారే సలహా ఇచ్చి వుంటారని అనుకున్నాడు. సుమని సర్‌ప్రైజ్ చేయ ాలనే ఉద్దేశ్యంతో ఉత్తరం సంగతి ముందు చెప్ప కుండా వారం తర్వాత క్రొత్త స్కూటర్‌తో ఇం ికి వచ్చాక అప్పుడు చెప్పాడు. చలమయ్యగారితో జరిగిన సంభాషణా చెప్పాడు.

'నాన్నగారికి ఏదైనా చిట్ డబ్బు అంది వు ుంది. అందుకే పంపించివుంటారు. ఇంత తొ ందరగా ఈ కోరిక తీరుతుందని అనుకో లేదు'' అంటూ సుమ చాలా సంతోషించింది. స్కూ టర్‌కి బొట్టుపెట్టి కొబ్బరికాయ కొట్టింది. వెం నే స్వీటు చేసి ఇరుగూపొరుగూ వాళ్ళకి కూ ా ఇచ్చి స్కూటర్ కొన్న సంగతి చెప్పి వచ్చి ంది. సుమ హడావుడీ, సంబరం చూసి తనకీ ఆన ందంగా అనిపించింది.

'టిఫిను తీసుకోండి'' పకోడీల ప్లేటును మం చం ప్రక్కనున్న టీపాయ్‌మీద పెడుతూ సుమ అన్న మాటలకి అశోక్ ఆలోచనల నుండి బయట పడ్డా డు.

'సుమా, నువ్వు ఎందుకు రానంటున్నావో నాక కారణం తెలియాలి. ఏమీలేదని మాత్రం బు ుకాయించకు. నువ్వు చెప్పకపోతే టిఫినే కాదు, నేను భోజనం కూడా చేయను. తినకపోయినా పర్వ లేదని అనుకుంటే మాత్రం చెప్పకు'' అన్న ాడు.

ప్పక తప్పదని సుమకి అర్థమైంది.

'సరే. చెబుతాను కానీ మీకెలా అర్థమౌతుం దో. నేను నా మనసులోని ఫీలింగ్సుని సరిగా చెప్ప గలుగుతానో లేదో మాత్రం తెలియదు. ఒక విష యం పట్ల అందరి ఆలోచనలూ ఒకేలా వుండవు . నేను బాగా ఫీలయిన విషయం మీకు చాలా చిన్న దిగా అనిపించవచ్చు. అందుకే చెప్పలేకపోయా ను. తప్పదంటున్నారు కాబట్టి చెబుతాను'' అం టూ దిండుకు ఆనుకుని కూర్చుని మొదలుపెట్టింది.

''మా అమ్మకి తొమ్మిది పేటల చంద్రహారం ఉంది. పెళ్ళికి ముందు అమ్మమ్మ చేయించిన హారాన్ని. మా తాతగారికి రాదని ఆశ వదిలేసుకున్న బాకీ ఒకటి అనుకోకుండా వసూలయి డబ్బు చేతికందింది. ఆ డబ్బుతో తాతగారు ఏదైనా పొలం కొంటానని అంటే అమ్మమ్మ అమ్మకి పెద్దగొలుసు చేయించమని అడిగిందట. రెండు మూడు పేటల గొలుసు చేయించాలని తాతగారు అనుకున్నా ఒప్పుకోలేదు. అప్పటివరకూ ఆ వూళ్ళో తమ బంధువుల్లో ఎవరికీలేని పెద్ద గొలుసు చేయించాలని పట్టుబట్టి అమ్మమ్మ తాతగార్ని ఒప్పించింది.

ఇక తర్వాత కంసాలిని తమ ఇంటి అరుగు మీద కూర్చుని ఆ నగ చేయాలని అమ్మమ్మ పురమాయించింది. అందుకుగాను ఎక్కువ మజూరీ ఇస్తామని ఆశపెట్టి ఒప్పించింది. అతనికి భోజన సదుపాయాలన్నీ అమ్మమ్మే చూసుకునేది. అమ్మమ్మ బాగా తెల్లవారు ఝామునే లేచి కంసాలి వచ్చే సమయానికి తన పనులన్నీ ముగించేసుకునేది. ఇంటిముందు ద్వారానికి, ఒక ప్రక్కన వున్న అరుగుమీద అతను తన సరంజామా అంతా పెట్టుకుని పనిచేస్తోంటే..మరోవేపు అరుగుమీద అమ్మమ్మ ఏ భాగవతమో, రామాయణమో చదువుకుంటూ కూర్చునేదట! ఇరుగుపొరుగు ఆడవాళ్ళు కూడా నలుగురైదుగురు చేరుతూ వుండేవాళ్ళు. ఇంకెవరి పనీ ఒప్పుకోకుండా ఆ ఒక్క హారాన్ని పూర్తి చేయటానికి మూడునెలలకి పైగానే పట్టిందట. ఆలశ్యమైనా ఫరవాలేదుకానీ నగిషీ బాగా రావాలని అమ్మమ్మ షరతు పెట్టింది మరి!

ఆ హారం పూర్తయ్యాక మంచిరోజు చూసి అమ్మమెడలో వేసి అమ్మమ్మ గుడికి తీసుకెళ్ళింది. పూజారిగారు అక్షింతలు వేసి ''సూరమ్మగారూ, మీ అమ్మాయి క్రొత్త నగ ధరించిన వేళావిశేషాన్ని బట్టి మహారాజులాంటి భర్త వెతుక్కుంటూ వస్తాడు. మూడు నెలలలోపే మంచి సంబంధం కుదురుతుంది చూడండి'' అన్నారట. పూజారిగారి వాక్కు ఫలించినట్లుగా మరుసటి నెలలోనే అమ్మకి పెళ్ళి కుదిరింది. అప్పటివరకూ అమ్మా వాళ్ళ బంధువుల్లోని అమ్మాయిలందరికీ వ్యవసాయదారుల కుటుంబాల వాళ్ళలోనే పెళ్ళిళ్ళు జరిగాయి. అమ్మకి మాత్రం ఉద్యోగస్థుడితో పెళ్ళి కుదరటం అదో ప్రత్యేకతగా అమ్మమ్మకి ఆనందాన్ని కలిగించింది.

పెళ్ళిచూపుల రోజే తాంబూలాలు పుచ్చుకున్నారు. ఆరోజు ఇరుగు పొరుగూ ఆడవాళ్ళు చేరి బాగా వేళాకోళాలు చేశారట!



''పెళ్ళి కొడుకు అమ్మాయి మొహం చూసినట్లే కనిపించలేదు. అతని చూపులన్నీ మెడలోని చంద్రహారం దగ్గరే ఆగిపోయాయి! అసలు ఆ హారం చూసే ఒప్పుకుని ఉంటాడని నా అనుమానం'' అని ఒకరు నవ్వుతూ అంటే...

''అవును..నిజమే! అది మామూలు హారమా మరీ..కొద్దో గొప్పో మహత్తు ఉండకుండా ఎలా ఉంటుంది? సూరమ్మ పిన్ని భాగవత రామాయణాలు పారాయణ చేస్తోంటే వింటూ చేసిన నగ కదా మరీ'' అని ఇంకొకరూ సరదాగా అన్నారట! ఇక వాళ్ళ మాటలకి అమ్మమ్మ మురిపెం వేరే చెప్పక్కర్లేదు.

ఈ కబుర్లన్నీ మాకు అమ్మ ద్వారా తెలియటమే, మాకు ఊహ తెలిసేసరికే అమ్మమ్మ, తాతయ్య చనిపోయారు. అమ్మ తీరుబడిగా ఉన్నప్పుడు అపుడపుడూ మా ఇంటి ముందున్న మెట్లపై కూర్చుంటుంది. ఖాళీగా ఉంటే మేం ముగ్గురం అక్కచెల్లెళ్ళం కూడా అమ్మ చుట్టూ చేరి కబుర్లలో పడతాం.

అలాంటి సమయాలలో చిన్న చెల్లెలు ఉమ, అమ్మని తన పెళ్ళిముందు సంగతుల గురించి అడుగుతూంటుంది. లేకపోతే చంద్రహారం గురించి కదుపుతుంది. అమ్మ కూడా చాలా ఇష్టంగా ఆ నగ గురించి చెప్పినదే చెప్పటమో లేక ఏదైనా క్రొత్త సంగతో చెబుతూంటుంది.

ఒకసారి ఉమ ''ఎందుకమ్మా..అమ్మమ్మ కంసాలిని ఇంటి ముందు కూర్చోబెట్టి హారం చేయాలని అంది? బంగారంలో కల్తీ జరుగుతుందని భయమా?'' అని అడిగితే అమ్మ ''అది ఒక కారణం అయివుండవచ్చునేమో. కానీ అసలు కారణం మాత్రం అతనికి కావలసిన సదుపాయాలన్నీ అమర్చి ఇంటి దగ్గర చేయిస్తే నిదానంగా, శ్రద్ధగా బాగా చేస్తాడని మా అమ్మమ్మ ఉద్దేశ్యం అయి వుంటుంది. మా అమ్మ ఏ పని చేయాలో అయినాసరే రాజీ పడేదికాదు'' అని చెప్పింది

ఇంకొకసారి ''పూజారిగారు చెప్పినట్లే అయిందని అంటావుగానీ, మహరాజు ఎక్కడ వచ్చాడూ మామూలు ఉద్యోగస్థుడితోనేగా నీ పెళ్ళి జరిగిందీ..!'' అని ఉమ అడిగితే అమ్మ నవ్వుతూ చెప్పింది

''మనసెరిగి అభిమానంగా చూసుకునే భర్త ఏ భార్యకయినా మహరాజులాంటివాడే! ఆ భార్యకి మహారాణీకి జరిగినట్లే జరుగుతుంది! 'నన్ను సంప్రదించకుండా మీ నాన్న ఏ పనైనా చేస్తారా? నా మాట ఏదైనా కాదని అంటారా?''

ఆ మాటలకు ఉమ నవ్వింది. ''నాన్న నీ మాట ఏదీ కాదనకపోవటంలోని అసలు రహస్యం నే చెప్పనా? నాన్నకి ఇష్టంలేదని తెలిసినదేదీ నువ్వు అడగనే అడగవు. అదీ సంగతి!'' ఉమ మాటలకు అందరం నవ్వాం.

ఆ హారం అమ్మ వేసుకోగా మేం ఎక్కువసార్లు చూడలేదు. మాకు తెలిసి ఏ రెండు మూడు సార్లు వేసుకుందేమో, అంతే. ఇంట్లోని ఏ అవసరాలకో లేక మా చదువుల ఖర్చుకో దేనికోదానికి బ్యాంకులో పెట్టి డబ్బు తెస్తూండేవారు. నాన్న ఏదో చిట్ కడుతూంటారు. డబ్బు అందినప్పుడు హారాన్ని తెచ్చేవాళ్ళు. కానీ మళ్ళీ తొందరగానే బ్యాంకుకి వెళ్ళిపోయేది. ఉమకే ఆ హారం అంటే ఇష్టం. ఎప్పుడైనా సరదాగా వేసుకుంటూండేది. అంత పెద్ద గొలుసు వేసుకోవటం నాకూ, రమకీ కూడా ఇష్టం ఉండేది కాదు. ఒక ఆదివారం ఉమ పట్టు లంగా, ఓణీ వేసుకుని ముస్తాబైంది. బీరువాలోని చంద్రహారం వేసుకుని అమ్మ దగ్గరకు వెళ్ళి ''ఎవరింటికైనా వెళ్ళి ఏమైనా ఇచ్చి రావాలన్నా, అడిగి రావాల్సిన పనివున్నా చెప్పమ్మా, చేసేస్తాను'' అనడిగింది.

అమ్మ దానివేపు చూసి ''పండుగా లేదు, పేరంటమూ లేదు. తోచీ తోచక ఎందుకీ ముస్తాబు?'' అంది.

''ఏవుందమ్మా! పండుగనాడో, పేరంటానికో వేసుకోవాలని అనుకుంటే ఈ హారం మాతల్లి ఉండొద్దూ! ఎప్పుడూ అత్తింట్లోనే ఉంటుందాయె! పుట్టింటికి వచ్చినా పట్టుమని పదిరోజులైనా ఉండదు కదా, మళ్ళీ పరిగెత్తుకు వెళ్ళిపోతుంది. అందుకే ఉన్నప్పుడే సింగారించుకుని నాలుగిళ్ళకూ వెళ్ళి చూపించేసి వస్తే సరదా తీరుపోతుంది. ఈ హారం ఇంట్లో ఉన్నప్పుడే పండగను కుని ముస్తాబు అయితేసరి!'' అంది ఉమ జడను

**గోగినేని మణి**

వయ్యారంగా గుండ్రంగా తిప్పుతూ.

అమ్మ నవ్వి, "ముందు డాబామీద ఆరేసిన బట్టలన్నీ తీసుకురా. వర్షం వచ్చేలా వుంది. ఎవరింటికి వెళ్ళాలో తర్వాత ఆలోచిద్దాం" అంది.

ఉమ కాస్సేపటిలోనే బట్టలన్నీ తెచ్చి నేను కూర్చున్న మంచం మీద పడేసి గాడావుడిగా అరిచింది. "రమా..రావే, నీకో సంగతి చెప్పాలి!"

"ఎందుకంత గట్టిగా అరుస్తున్నావే?" అంటూ ప్రక్క గదిలో వున్న రమ వచ్చింది.

"ఇప్పుడు ఏం జరిగిందో తెలుసా? నేను డాబాపైకి వెళ్ళేసరికి వాళ్ళ డాబా మీద ప్రవరాఖ్యుడున్నాడు" అంది.

మా ప్రక్కింటి వాళ్ళ అబ్బాయి ప్రకాష్‌కి 'ప్రవరాఖ్యుడు' అనే నిక్ నేముంది. అమ్మాయిలు ఎదురుపడితే చటుక్కున తలవంచుకుంటాడని మా వీధిలోని అమ్మాయిలు అతనికి పేరు పెట్టారు. రెండు, మూడుసార్లు మేం మా డాబామీదకి వెళ్ళినపుడు, వాళ్ళ డాబామీద అటూ ఇటూ తిరుగుతూ చదువుకుంటున్న ప్రకాష్ వెంటనే క్రిందకి దిగి వెళ్ళిపోయాడు. అందుకే మేమూ అతనికి ప్రవరాఖ్యుడనే పేరుని స్థిరపరిచేశాం.

"ఏముందీ..నిన్ను చూసి క్రిందకి వెళ్ళిపోయాడంతేగా!" అంది రమ.

"అదే అయితే విశేషమేముంది! నేను బట్టలు తీస్తూ ఇటు వస్తే ఇటువచ్చి, అటువేపు వెళ్తే, అటు వచ్చి ఏదో చెప్పాలని చూశాడు నాకు భయమేసి బట్టలు తీసుకుని గబగబా వచ్చేశాను!" అంది.

"భయమెందుకూ? అసలు ఏం చెప్పబోయాడంటావూ?" రమ నవ్వుతూ అడిగింది.

"ఏం ఉందీ ఐ లవ్ యూ చెప్పాలనే అతని ఉద్దేశ్యమని తెలిసిపోతూనే వుంది! భయమెందుకంటావేంటి? అవునని చెప్పాలంటే నామో లైన్ క్లియర్ లేదు. కాదని అనటానికి కాబోయే ఇంజినీరుని చిన్నబుచ్చినట్లుంటుంది కదని సందేహం! ఇదంతా అమ్మమ్మ హారం మహత్యమే! చూశారా, ప్రవరాఖ్యుడంతటివాడినే పడగొట్టేసింది!" అంటూ నవ్వింది.

"అమ్మో ఇక నేనెవరి ఇంటికి వెళ్ళను బాబూ, ఈ హారం బీరువాలో పెట్టేయ్" అంటూ తీసి రమ చేతిలో పెట్టింది.

ఇంతలో కాలింగ్ బెల్ మ్రోగితే అటు చూశాం. వరండాలో ప్రకాష్ నిలబడి వున్నాడు. ఉమ వెళ్ళి మాట్లాడి వచ్చింది. మొహం అదోలా పెట్టి నసుగుతూ చెప్పింది.

"వాళ్ళ బంతి మన డాబా మీద పడిందట. వెళ్ళి తీసుకుంటానని అడిగాడు."

అంటే..ఉమ బట్టలు తీస్తుంటే, బంతి అటు విసరమని అడగాలని అతను అనుకున్నాడన్నమాట!

మేం పెద్దగా నవ్వాం.

ఉమ విసుక్కుంటూ "ఎందుకే అలా నవ్వుతున్నారు? మీకు అసలు సంగతి తెలియటం లేదు. నేను ఆ చంద్రహారం వేసుకుని వున్నప్పుడు చూసి ప్రేమలో పడిపోయి నాతో ఆ మాట చెప్పాలని ఆరాటపడ్డాడు. నేను వినిపించుకోకుండా వచ్చేసరికి ఇంటికే వచ్చేశాడు. కానీ నేను ఆ హారం తీసేయటం వలన అతనికి చాలా మామూలుగా కనిపించి వుంటాను. అందుకే ఇక ఏం చెప్పాలో తోచక బంతి గింతీ అని ఏవో మాట్లాడేశాడు. అదీ విషయం! అమ్మమ్మ హారమా మజాకానా?!" అంది.

ఉమ మాటలని ఆ రోజంతా సరదాగా తలుచుకుని తలుచుకుని నవ్వుకున్నాం.

ఒకసారి నాన్న అమ్మతో మరునాడు చంద్రహారాన్ని ఏదో అవసరానికి డబ్బు కావాలని బ్యాంకులో పెడతానని చెబుతున్నారు.


అక్కడే వున్న రమ నాన్నతో "ఏంటి నాన్నా..ఆ హారాన్ని ఎపుడూ ఇంట్లో ఉండనివ్వరు? అమ్మ ఏ పెళ్ళికైనా, పేరంటానికైనా వేసుకోవాలంటే అవసరానికి ఉండదుగా?" అంది.

నాన్న చిన్నగా నవ్వారు.

"ఆ గొలుసు ఎక్కడున్నా ఒకటే! బీరువాలో ఉన్నా బ్యాంకులో ఉన్నా కనిపించదు. మీ అమ్మ మెడలో ఉన్నా ఎవరికీ కనిపించదు!"

అమ్మ బయటకు వెళ్ళేటప్పుడు పమిటచెంగు భుజం చుట్టూ కప్పుకుంటుంది. అందుకని నాన్న అలా అన్నారు. మేం నవ్వుతోంటే అమ్మ నాన్నవేపు రోషంగా చూసి "అయితే గొలుసు ఎక్కడున్నా ఒకటే అని బ్యాంకులో దాస్తున్నారు కానీ మీ అవసరాల కోసం కాదన్నమాట! ఇక ఇంట్లోనే ఉండనివ్వండి. నేనూ ఇక బయటకు వెళ్ళేటప్పుడు పిల్లల్లా గొలుసును పమిటపైన అందరికీ బాగా కనపడేటట్లు వేసుకుంటాను. సరేనా?" అంది.

మేం నవ్వుతోంటే నాన్న "సరేలే. అలాగే" అన్నారు.




ఆ మరునాడు అమ్మ బీరువాలో గొలుసుతీసి నాన్నకిస్తే వద్దన్నారు. అమ్మ "అదేమిటీ..నిన్న అనుకున్న మాటలు నిజంగానే నిజమనుకుంటున్నారా ఏం! మా అమ్మ తన ముచ్చటకొద్దీ చేయించిందే కానీ నాకు వేసుకోవాలనే మోజు ఎపుడూ లేదు. అవసరాలకి ఎవరినీ అడగక్కర్లేకుండా అదుకుంటోంది. తీసుకెళ్ళండి" అంది.

"కాదులే. ఈసారికి ఎవరి దగ్గరైనా తీసుకుంటాను. పిల్లలైనా ఎపుడైనా వేసుకోవాలన్నా ఉంటుంది" అంటూ నాన్న అమ్మ మాటల్ని వినిపించుకోలేదు. అప్పటినుండీ నాన్న ఇంకెప్పుడూ ఆ హారాన్ని బ్యాంకులో పెట్టలేదు.

ఆమధ్య భాగ్యలక్ష్మిగారి మనమరాలి పుట్టిన రోజు ఫంక్షన్‌కి వెళ్తూ అమ్మ నన్నూ తనతో రమ్మంది. సరేనని నేనూ రెడీ అయ్యాను. ఆ చంద్రహారం వేసుకోమంటే ఏదో పెళ్ళికి వెళ్ళినట్లుగా పుట్టినరోజు పేరంటానికి ఇంత పెద్దహారం వేసుకోవటమేమిటని వద్దన్నాను.

"అమ్మ ఉద్దేశ్యం నీకర్థమైనట్లు లేదు. నీకు డిగ్రీ అయిపోయిందిగా. ఇక పెళ్ళి చేసెయ్యాలనే ఆలోచన వచ్చి వుంటుంది. ఈ గొలుసు వేసుకు వెళ్తే అమ్మలాగే నీకు కలిసివస్తుందనే సెంటిమెంటు ఏదో వున్నట్లుంది. వేసుకుంటే ఏం పోయిందీ" అంటూ ఉమ బలవంతంగా మెడలో వేసింది. రెండు పేటలు కనిపించేట్లుగా, మిగతా గొలుసు మడతల్లో ఉండేట్లుగా సర్దుకుంటూంటే ఉమ అంది.

"సుమా..అక్కడెవరైనా ఈ గొలుసు గురించి అడిగితే అమ్మమ్మ ఎలా చేయించిందీ, అమ్మకి ఎలా కలిసి వచ్చిందీ అంతా వివరంగా చెప్పు."

"అవునవును. నేనందుకేగా వెళ్తున్నానూ. అక్కడికెళ్ళగానే అందర్నీ కూర్చోబెట్టి ఈ హారం వృత్తాంతం బెట్టిదనగా..అంటూ మొదలుపెట్టి కథాకాలక్షేపం చేస్తాను సరేనా!" అన్నాను చిరాకుగా.

"ఏమో బాబూ నేను మాత్రం ఈ గొలుసు వేసుకున్నప్పుడు ఎవ్వరైనా అడిగితే దాని గురించిన సమాచారమంతా వివరంగా చెప్పాల్సిన నైతిక బాధ్యత నామీద ఉందనుకుంటాను. అలా చెప్తే, ఆ లోకం నుండి అమ్మమ్మ ఆత్మ సంతోషిస్తుందని నా నమ్మకం మరి! మొన్నామధ్య నేనీ గొలుసును వేసుకుని మన పెరట్లో తిరుగుతున్నప్పుడు ప్రక్కింటి సుబ్బమ్మగారు గోడమీద నుండి చూసి "ఇటు రావే అమ్మడూ..మీ అమ్మ గొలుసు చేయించిందా చూస్తాను" అని పిలిచారు. ఎవరైనా అడగకపోయినా ఆ గొలుసు గురించి చెప్పే అలవాటు నాది. ఇక

ఒక్కతే చేసేందుకు పూరు ంటాను! ఫెంగున పెళ్ళి పీట్లగోడ ఎక్కి కూర ని ఆ చంద్రహారం చరిత్ర అంతా చెబుతోంటే ఆవిడ చెంపకి చేయి ఆనించుకని 'ఆహా.. అలాగా' అంటూ ఎంత ఆశ్చ ర్యంగా విన్నారనుకున్నావ్! వరకు ఒక మాట అన్నారు "మా మనవరాలు ుబ్బులకి నాలుగైదు సంబంధాలు పెళ్ళి చూపుల రకూ వచ్చి వెనక్కి వెళ్ళిపోయాయి. ఈసారి పెళ్ళి చూపుల్లో మీ అమ్మ వడిగి ఆ హారం వేయాలి!'' అని ఉమ నవ్వుతూ చెప్పింది.

రమ వెంటనే అంది "అస ు ఆ హారం మహత్తు తెలియాలంటే సుబ్బలక్ష్మికే యాలి''

"ఇంకానయం! మన పెళ్లోని రుబ్బురోలుకి వేసి పరీక్షిద్దామనలేదు'' ఉ ు నవ్వుతూ అన్న మాటలకి అమ్మ దానివేపు క ంగా చూసింది.

అంతకు రెండురోజుల క్రితమే ఎదురింటి పంతులుగారిని ఉమ చెవిటి పంతులుగారంటూ ఏదో చెప్పబోతోంటే..."ఎవ ప్రవర్తన గురించి అయినా ప్రవృత్తి గురించి యినా విమర్శిస్తూ మాట్లాడుకోవచ్చుగానీ శారీ క లోపాలను బట్టి మాత్రం హేళనగా మాట్లా ుం మంచి లక్షణం కాదు'' అంటూ గట్టిగా మం లించింది.

అందుకని కాబోలు ఉమ సంజాయిషీ ఇస్తున్న ట్లుగా చెప్పింది. "నేను సుబ్బ క్ష్మిని రుబ్బురోలని అనలేదమ్మా. అమ్మమ్మ ారం మన ఇంట్లో వాళ్ళకే కలిసివస్తుంది కానీ అ ందరికీ ఏమిటని అన టానికి అలా అన్నానంతే! అ ు మొన్న సుబ్బమ్మ గారే ఏమన్నారో తెలుసా? నే వాళ్ళింటికి వెళ్ళేస రికి సుబ్బులు అరుగుమీద కూర్చుని సినిమా పత్రిక తిరగేస్తోంది. సుబ్బ మ్మగారేమో "అలా భూమికి భారంగా కూర్చు ప్రొద్దస్తమానూ ఆ బొమ్మల పుస్తకాలు తిరగే ్యకపోతే మీ అమ్మ ఒక్కతే పనిలో సతమతమవు ుంది కదా, చేతికి ఆసరాగా కొంచెం అటూ ూ తిరిగితే కాస్త ఒళ్ళయినా తగ్గుతుంది.. ప్పటికే చుట్టాల్లో రుబ్బురోలని పేరొచ్చి వ న సంబంధాలన్నీ వెనక్కి పోతున్నాయి..'' ంటూ కోప్పడుతు న్నారు.''

ఈసారి మాతోపాటూ అమ్మ కూడా నవ్వే సింది.

భాగ్యలక్ష్మిగారింటికి పేరంటానికి వెళ్ళొచ్చాక ఉమ వేళాకోళాలు మొదలుపెట్టింది.

"అక్కడంతా హారాన్ని చూసారా? ఎక్కడ చేయించారూ? అని అడిగారా?'' అంటూ ప్రశ్నలు వేసి ఆటపట్టించింది.

పదిహేనురోజుల తర్వాత భాగ్యలక్ష్మిగారి దగ్గ ర్నుండి మాకు కబురు వచ్చింది. వాళ్ళ బంధువుల అబ్బాయి గురించిన వివరాలు చెప్పి మాకు నచ్చితే పెళ్ళిచూపులకి వస్తారని తెలియచేశారు. అమ్మావా ళ్ళకూ నచ్చి "సరే'' అన్నారు.

మీరు పెళ్ళి చూపులకని వచ్చిన రోజున నేను హారం వేసుకోనని అంటే అమ్మకంటే ఎక్కువగా ఉమే బలవంతపెట్టి వేసింది.

మీరంతా వెళ్ళిపోయాక నాన్న చాలా ఆనం దంగా చెప్పారు.

"మాకున్నదేదో ముగ్గురమ్మాయిలకీ సమా నంగా చెందుతుంది. ఇపుడు మీకు ఏం కావాలో అడగండని అంటే వాళ్ళు ఏమీ అవసరం లేద న్నారు. సుమకి ఇంత సులువుగా సంబంధం కుదు రుతుందని అనుకోలేదు!''

ఉమ ఇక విజృంభించేసింది. "ఇదంతా ఎవరి వల్ల జరిగిందనుకుంటున్నారు నాన్నా! కేవలం నావల్లే! భాగ్యలక్ష్మిగారింటికి పేరంటానికి వెళ్ళేట ప్పుడు వద్దన్నా సుమ మెడలో హారం వేశాను. అంతే అక్కడ ఆవిడ కంట్లోపడింది. సంబంధం చెప్పారు. ఇప్పుడు పెళ్ళి చూపుల్లోనూ వద్దన్నా హారం వేసాను కాబట్టే వాళ్ళకి అంతగా నచ్చి ఏమీ అడగలేదు. అలా కాకుండా మామూలుగా కని పించినట్లయితే, వాళ్ళూ మామూలు వాళ్ళలాగే కట్నకానుకలంటూ అన్నీ అడిగేవాళ్ళే! ఇదంతా అమ్మమ్మ హారం మహత్యమే! మీకెవరికీ అర్థం కావటం లేదు కానీ!''

అందరం నవ్వుతూంటే నాన్న కూడా నవ్వుతూ "అయితే విక్రమార్కుడి సింహాసనానికి ఉన్నట్లుగా మీ అమ్మమ్మ చంద్రహారానికీ పవరుంద న్నమాట!'' అన్నారు.

నేను తీసి అక్కడ పెట్టిన గొలుసును ఉమ వేసు కుని అద్దం ముందు నిలబడి అటూ ఇటూ తిరిగి చూసుకుంటూ "అమ్మా నీలాగే సుమకీ పెళ్ళి కుదిరింది. రమకీ పెళ్ళి చూపులరోజున ఈ హారం వేస్తాను. ఇక తర్వాత నేనేగా. నా తర్వాత ఎవరూ లేరు కాబట్టి ఇది నాకే చెందుతుంది. వాళ్ళిద్దరికీ ఎలాగూ ఇష్టం లేదుగా!'' అంది.

"అపుడే దీనికెన్ని తెలివితేటలో చూడమ్మా'' అని రమ అంటే అందరం నవ్వుకున్నాం. అలా ఎన్నెన్నో ముచ్చట్లతో ముడివడిన ఆ చంద్రహా రాన్ని...''

సుమ ఒక క్షణం మౌనంగా ఉండిపోయింది.


"ఏమైంది?'' అశోక్ అడిగాడు.


"మా అమ్మావాళ్ళు అమ్మేశారు'' రుద్ధకం ఠంతో సుమ అంది.

"అదేంటి?''

"మీకు గుర్తుందిగా..స్కూటర్ కొన్న రెండు రోజులకి మా ఫ్రెండు వాళ్ళ పాప బారసాలకని వాళ్ళవూరు సాయంకాలానికి వచ్చేస్తానని చెప్పి వెళ్ళాను. అక్కడ మధ్యాహ్నం భోజనాలయ్యాక ఇంకొక గంట ప్రయాణమేగా అని మావూరు వెళ్ళాను. మాటల మధ్య "స్కూటర్ కొనుక్కో మని డబ్బు పంపించారు. నాన్నకి ఏదైనా చిట్ డబ్బు అందిందా?'' అని అమ్మని అడిగాను. అమ్మ సరిగా చెప్పకుండా అవునంటూ ఏదో నసు గుతున్నట్లుగా సమాధానం చెప్పి వెంటనే మాట మార్చి ఏదో మాట్లాడుతోంటే నాకు అనుమానం వచ్చింది. "నిజం చెప్పమ్మా'' అంటూ మళ్ళీ మళ్ళీ అడిగేసరికి చంద్రహారం అమ్మేశామని చెప్పింది. నాకు ఏడుపు ఆగలేదు. "మేం స్కూటరు కావా లని గొడవ పెట్టినట్లుగా ఎందుకు చేశారమ్మా అలా?'' అంటూ ఏడిచేశాను.

ఎప్పుడో ఒకసారి రమ "ఇంత పెద్ద గొలుసు వేసుకోవటం ఎవరికీ ఇష్టం ఉండటం లేదుగా, చెడ గొట్టి చిన్న చిన్న నెక్లెసులుగా చేయించొచ్చు కదమ్మా'' అని అడిగితే అమ్మకి కోపం వచ్చింది. "ఇంటిముందు కంసాలిని కూర్చోబెట్టి ఎంత శ్రద్ధగా చేయించానో తెలుసుగా, ఈ హారాన్ని



అమ్మటం కానీ చెడగొట్టటం ానీ చేయకంటూ అమ్మమ్మ ఎన్నోసార్లు చెప్పింది మా అమ్మ జ్ఞాపకంగా నేనున్నన్నినాళ్ళూ ఈ ారం ఇలా ఉండాల్సిందే'' అని అమ్మ ఖచ్చితంగా చెప్పిందపుడు.

అలా చెప్పిన అమ్మ ఇపుడు ఏదో ముంచుకు వచ్చిన అవసరానికన్నట్లుగా స్కూటర్ కోసం అమ్మటమేమిటి? నాకు బా కోపం కూడా వచ్చింది. అమ్మని ఇదే అడి ే అనునయిస్తూ చెప్పింది.

''నాన్నకి చిట్ డబ్బు ఇంకో రెండు సంవత్సరాలకిగానీ అందదు. అప్పటికి మీ కొనుక్కోగలుగుతారు. అలాకాకుండా అల్లుడి అవసరానికిచ్చినట్లుగా ఉండాలని నాకు బాగా నిపించింది. బీరువాలో ఉండటమేకానీ ఆ గొలుసు ను ఎవరూ పెట్టుకోవటం లేదు. అలా ఉండేకంటే మీకు రోజూ ఉపయోగపడే వస్తువుగా మారటం బావుంటుందని అందరికీ అనిపించింది! ఆ గొల ు ఇలా ఉపయోగపడినందుకు సంతోషించాలే ానీ నేనేం మనసు కష్టపెట్టుకోలేదు. ఇది కావాల పుడూ అడగని అల్లుడి అవసరం తెలుసుకుని వ్వగలిగినందుకు మాకు చాలా తృప్తిగా, ఆనంద గా అనిపించింది. నువ్వెందుకంత బాధపడుతున్నా వ్?''

''అమ్మమ్మ జ్ఞాపకంగా హారం అలాగే ఉండాలని అనుకోలేదా? ఆ హారం గురించి ఎన్నెన్ని ముచ్చట్లు చెప్పుకునే వా ం?''

''అపుడు అలా అనుకునే వాళ్ళం. ఇపుడు ఇంకోలా అనుకుంటాం! మ ుష్యులకే కాదు, వస్తువులకీ కాలపరిమితి ఉంట ంది. మన అవసరాల్ని బట్టి ఉపయోగకరంగా ేటినైనా రకరకాలుగా మార్చుకుంటాం. దాని ంత బాధపడకూడదు. ఏ వస్తువులు లేకపోయినా పిల్లల మనస్సుల్లో కన్నవాళ్ళ జ్ఞాపకాలు తేనె టలా ఉండనే ఉంటాయి. మీ ఇంట్లో మమ్మ గురించి ఏవో మాటల సందర్భంలో గుర్తు చేసుకుంటూనే ఉండవూ..!''

''ఉమ ఆ హారం తనే తీ ుకుంటానని అనేదిగా. దానికి ఆ హారం అంటే ఎంతో ఇష్టం.'' వెక్కిళ్ళు పెడుతూ అన్నాను.

అమ్మ చిన్నగా నవ్వింది.

''అసలు ఈ ఆలోచన ఉమే ముందుగా చెప్పి ది. వాళ్ళిద్దరి పెళ్ళిళ్ళకీ వాళ్ళకి నచ్చినవి నెక్లెసులు చేయించొచ్చు. ఇంకా టైముంది కాబట్టి ఫరవాలేదు'' అంటూ అమ్మ నన్ను చాలాసేపు సముదాయించి మీకు ఈ విషయం చెప్పవద్దని నా దగ్గర మాట తీసుకుంది.

''ఎందుకంత బాధపడుతున్నావు? ఆ గొలుసు లేకపోతే మాత్రం మనం అమ్మమ్మ గురించి మాట్లాడుకోవటం మానేస్తామా ఏమిటి!'' అంటూ రమ, ఉమ నచ్చచెప్పారు.

నేను ఊరికి వెళ్ళివచ్చిన సంగతి మీకు చెప్పలేదిక. స్కూటర్ని చూసినపుడల్లా తెలిసో తెలియకో, ఆ హారం అమ్మెయ్యటానికి కారణమయ్యాననే అపరాధ భావంతో ముడుచుకుపోతున్నారు. అందుకే కొన్నాళ్ళకి మనసు సర్దుకున్నాక చెప్పొచ్చులే అనిపించింది.''

చెప్పటం ముగించిన సుమ కళ్ళల్లోని తడిని చెంగుతో తుడుచుకుంది.

అశోక్ ఏమీ మాట్లాడకుండా మౌనంగా అనునయిస్తున్నట్లుగా సుమ చేతిని నిమురుతూ రెండు క్షణాలు అలాగే ఉండిపోయాడు.

అతనికి ఇదంతా చెప్పి అనవసరంగా బాధపెట్టానేమో అనుకున్న సుమ మరునాటి నుండి అతను స్కూటర్పై ఆఫీసుకు మామూలుగానే వెళ్ళి వస్తూండటం చూసి తేలికగా నిట్టూర్చింది. ఇక ఎప్పుడైనా ఎక్కడికైనా వెళ్దామని అతనడిగితే కాదనకుండా వెళ్ళాలని అనుకుంది.

★★★

నెలరోజుల తర్వాత-అశోక్ సుమతో ''వరుసగా రెండు రోజులు సెలవులు వచ్చాయిగా. రేపు మీ ఊరికి వెళ్ళివద్దాం. చాన్నాళ్లయిందిగా!'' అన్నాడు.

సుమ ఆనందంగా తలవూపింది.

★★★

అశోక్, సుమలను చూసి గుమ్మంలో నిలబడి వున్న ఉమ ''అమ్మా..అక్కాబావ వస్తున్నారూ'' అంటూ కేక పెట్టింది.

కుశలప్రశ్నలూ, కాఫీలు అయ్యాక అశోక్ అత్త గారి దగ్గరకెళ్ళి జేబులో నుండి ఎర్రని కాగితం పొట్లం తీసి ఆవిడ చేతుల్లో పెట్టాడు.

ఆవిడ ఆశ్చర్యంగా సుమ వేపు అశోక్ వేపు చూశారు. అందులో వున్న గొలుసును చూసి సుమ తల్లి దగ్గరకు వచ్చి ప్రక్కన కూర్చుని మెల్లగా అంది ''ఇలా తీసుకువచ్చినట్లు నాకూ తెలియదమ్మా. అమ్మమ్మ హారం గురించి చెప్పాలని చెప్పలేదు. చెప్పాల్సి వచ్చింది.''

''అత్తయ్యా మీ అందరికీ ఇష్టమైన, మీ అమ్మగారి జ్ఞాపకంగా వున్న హారాన్ని మేం అడగకపోయినా, మా అవసరాన్ని తెలుసుకుని కానుక ఇవ్వటం కోసం మీరు అమ్మేశారు! మీ అభిమానానికీ, అప్యాయతకూ ప్రతిగా నా సంతోషంకొద్దీ మీకూ ఓ చిన్న కానుక ఇవ్వాలని నాకూ అనిపించింది. అందుకే ఇది తీసుకువచ్చాను. ఇది ఆ హారంలాగే ఉండకపోవచ్చును. కానీ మీ అమ్మగార్ని జ్ఞాపకం చేస్తూండాలని అలాగే చేయించటానికి ప్రయత్నం చేశాను. అమ్మమ్మగారి హారం గురించిన ముచ్చట్లకు ముగింపులేకుండా కొనసాగింపునివ్వాలనే కోరికతో తెచ్చాను. మీరు కాదనకూడదు!''

అల్లుడి మాటలకు అభిమానంతో ఆవిడ కన్నులే కాదు, మనసు కూడా చెమ్మగిల్లినట్లయింది. మనసులోని ఆ ఆర్ద్రత మాటలోకీ జొరబడినట్లయి మాటలు తడబడ్డాయి.

''అయ్యో..ఇదేమిటీ..ఇలా''

ఆమె ఇంకేమీ మాట్లాడలేకపోయింది. అది మామూలు హారంలా కాక మమతల హారంలా కనిపించింది! దానిని ఒక చేతితో అప్యాయంగా పట్టుకుని సుమ దగ్గరకు వచ్చి సుమ చెంపని చేతితో తాకి మెల్లగా ''సుమా..నువ్వు నిజంగా మహారాణీవేనే!'' అని అక్కడ నుండి వెళ్ళిపోయారావిడ.

''ఏమిటీ, నిన్ను మీ అమ్మగారు మహారాణీ అంటున్నారూ?'' అశోక్ అడిగాడు.

''అంటే..మీరు మహారాజులాంటి మనిషని పరోక్షంగా మెచ్చుకోవటమన్నమాట!'' అంది సుమ తేలికపడిన మనసుతో హాయిగా నవ్వి. ●

